## ఎన్నికల నియమావళిని పాటించాలి

టేకులపల్లి, అక్టోబర్ 13 : ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి వ్యవహరించాలని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలందరు సహకరించాలని నోడల్ అధికారి,ఎంపీడీవో కె.వీరబాబు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 44 పోలింగ్ కేంద్రల వద్ద విద్యుత్, తాగునీరు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నూతన ఓటర్ నమోదుకు చివరి అవకాశం ఈ నెల 31వ రకు ఉంది అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఫారెస్ట్ అధికారులకు దుప్పి పిల్ల అప్పగింత

టేకులపల్లి, అక్టోబర్13 : బద్దుతండా పంచాయతీ పరిధి ఆంజనేయపాలెం గ్రామానికి శుక్రవారం ఉదయం దుప్పిపిల్ల వచ్చింది. దీనిని గమనించిన గ్రామ పెద్ద దుబాకుల ప్రసాద్ ఫారెస్ట్ అధికారులకు తెలిపారు. ఎఫ్ఆర్‌వో శీనునాయక్‌కు రాగా దుప్పి పిల్లను అప్పగించారు.



ఫారెస్ట్ అధికారులకు అప్పగిస్తున్న స్థానికులు

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

మణుగూరు టౌన్, అక్టోబర్ 13 : దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 30మంది యువకులు ప్రభుత్వ విప్ రేగా సమక్షంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్లపల్లి రాహుల్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భవిష్యత్తు తరాల గురించి ఆలోచించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో యువతకు అత్యంత ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. యువత రాజకీయాల్లో రావలని, సమాజం పట్ల సేవా భావం కలిగి ఉండాలన్నారు. యువకులు తలచుకుంటే ఏదైనా సాధించవచ్చన్నారు. యువత త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. యువతకు తాను ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

## 15 లీటర్ల నాటు సారా స్వాధీనం



నిందితుడితో పోలీస్ సిబ్బంది

టేకులపల్లి, అక్టోబర్ 13 : ఎన్నికల కోడ్‌లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చంద్రుతండ సమీపంలో 15 లీటర్ల నాటుసారా తీసుకెళ్తున్న వ్యక్తి పట్టుబడ్డాడు. ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చంద్రుతండ గ్రామానికి చెందిన గుగులోత్ రాజా అనే వ్యక్తి చంద్రుతండా నుంచి బొమ్మనపల్లి వైపు శుక్రవారం సాయంత్రం ఒక సంచిలో నాటు సారా ప్యాకెట్లు పట్టుకుని నడుస్తూ వస్తున్న క్రమంలో పోలీసులు అతనిని తనిఖీ చేయగా 15 లీటర్ల నాటు సారా తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ



యువకులకు వాలీబాల్ కిట్లు అందిస్తున్న ఎస్సై రాజ్‌కుమార్

బూర్గంపహాడ్, అక్టోబర్ 13 : ఆదివాసీ గ్రామాల్లో యువత క్రీడల్లో మక్కువ చూపాలని, యువత చెడుకు దూరంగా ఉండాలని, క్రీడల్లో రాణించి మంచిపేరు తెచ్చుకోవాలని ఎస్సై రాజ్‌కుమార్ ఆకాంక్షించారు. బట్టిగూడెం గుత్తికోయ యువకులకు శుక్రవారం ఆయన వాలీబాల్ కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. గుత్తికోయ గ్రామాల్లో యువతను పోలీసుశాఖ ప్రోత్సహిస్తూ కిట్లను పంపిణీ చేస్తున్నదని, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 20న సర్వసభ్య సమావేశం

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 13 : మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 20న నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులందరూ తప్పకుండా హాజరుకావాలని ఎంపీడీవో బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ చీమల నాగరత్నమ్మ అధ్యక్షతన సమావేశానికి సంబంధిత శాఖాధికారులు మూడు నెలల ప్రగతినివేదికలను ఈ నెల16న సాయంత్రం లోపు కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ





ఇల్లెందు రూరల్ : మాట్లాడుతున్న సీపీడీసీ ప్రధాన కార్యదర్శి పులిగళ్ల మాధవరావు, టేకులపల్లి : బతుకమ్మ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 13 : తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని సీపీడీసీ ప్రధాన కార్యదర్శి పులిగళ్ల మాధవరావు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో నైపుణ్యతను పెంపొందించుకోవాలన్నారు. బతుకమ్మ పేర్చడంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టేకులపల్లి, అక్టోబర్ 13 : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలని గ్రావిటీ ప్రీమియర్ కరస్పాండెంట్ బోడ పుణ్యానాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో బతుకమ్మ వేడుకల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బొడ్డుపల్లి బ్రహ్మచారి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు సక్రమంగా హాజరు కావాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 13: విద్యార్థినుల భవిష్యత్తును తీర్చిదిద్దడంతో గురువులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ఉందని మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ చింతా శారద అన్నారు. స్థానిక మహిళా డిగ్రీ కాలేజీలో శుక్రవారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. తొలుత కళాశాల వార్డెన్ జి.శైలజ, చీఫ్ వార్డెన్ పావని హస్టల్ నియమ నిబంధనలను డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలియజేశారు. కళాశాల నియమ నిబంధనలను పాటిస్తూ విద్యార్థినులు కళాశాలకు సరిగ్గా హాజరయ్యేలా చూడాలని వివరించారు. అధ్యాపకులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శారద



హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

## వాగులో పడి బాలుడి మృతి

మణుగూరు టౌన్, అక్టోబర్ 13: మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయితీలో ఉన్న వాగులో పడి యశ్వంత్ (12) శుక్రవారం మృతి చెందాడు. మృతుడు సురక్షాబస్టాండ్ నివాసిగా గుర్తించారు. స్థానిక పైలెట్‌కాలనీలోని ఎక్స్‌లెంట్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నట్లు స్థానికులు తెలిపారు.

## ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

జూలూరుపాడు, అక్టోబర్ 13 : దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో శాంతి యుతంగా ఎలాంటి అల్లర్లు లేకుండా నిర్వహించుకోవాలని జూలూరుపాడు సీఐ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెంగన్నపాలెం, జూలూరుపాడు, సూరారం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని ప్రజలకు, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్పత్రుల్లో అధికారుల తనిఖీలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 13: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు ఎండీ ఫైజ్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ఎంసీహెచ్ రామవరం, వీ కేర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులను శుక్రవారం సందర్శించారు. ఆస్పత్రుల్లో ఉన్న స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది నాగలక్ష్మి, బేబి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



స్కానింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న వైద్యాధికారులు